విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆకాశం వైపు బియ్యం ధరలు

- ఏకంగా ఒక బస్తా పై 500 పెరుగుదల.
- ఇటు కూరగాయల ధరలు
అటు నిత్యావసరాల ధరలతో ప్రజల బెంబేలు
- బాధ్యత మరిచిన సంబంధిత అధికారులు

విశాలాంధ్ర- వరికుంటపాడు: పెరిగిన కూరగాయల ధరలతో, నిత్యావసరాల ధరలతో సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా బియ్యం ధరలు ఏకంగా ఆకాశం వైపు చూస్తూ సామాన్య మధ్య తరగతి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో 25 కేజీలు ఒక బియ్యం బస్తా 1000 నుంచి 1100 రూపాయలు ఉండేది. కానీ ఏకంగా గత కొద్ది రోజుల్లోనే 1400 నుంచి 1500 రూపాయలకు మార్కెట్లో విక్రయిస్తున్నట్లు గృహిణిలు అంటున్నారు. ప్రతి నిత్యం అవసరమైన టమోటాలు కేజీ 100 నుంచి 120 రూపాయలు ఉండగా కేజీ కందిపప్పు 160 నుంచి 170 వరకు ఉంది. కేవలం 200 నుంచి 300 రూపాయల లోపు ధర ఉండే జీలకర 700 దాటి వెయ్యివైపుగా వెళుతుందని తెలుస్తుంది. ఈ మధ్యకాలంలో కొంచెం నూనెల ధరలు తగ్గాయని ప్రజలు సంతోష పడే లోపే రెండింతలుగా మారిన నిత్యావసరాల ధరలతో సాధారణ కుటుంబాల నెలవారీ ఖర్చు భారీగా పెరిగింది. వీటికి తోడు విద్యుత్ ఛార్జీలు సగటున వెయ్యి రూపాయల నుంచి 8 వేల రూపాయల వరకు పెరిగి కేవలం విద్యుత్ బిల్లును చూస్తే షాక్ కొట్టే విధంగా ఉందని ప్రజలు అంటున్నారు.

ఒక్కసారిగా రూ.500 పెరిగిన బియ్యం

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పుష్కలంగా వరి పంట పండిన బియ్యం ధరలకు ఇంత మేర ఒకేసారి రెక్కలు రావడం ఆశ్చర్యంగా ఉందని పేద ప్రజలు అంటున్నారు. గతంలో ఎప్పుడైనా ధరలు పెరిగితే ఒక బస్తా కి 50 నుంచి వంద రూపాయలు వరకు పెరిగేవని కానీ ఇప్పుడు ఏకంగా 500 ధర పెరిగిందని ప్రజలు వాపోతున్నారు.

దినసరి కూలి రూ.500 దినసరి ఖర్చు రూ.1000

దినసరి కూలీ చేసే శ్రీనివాసులు విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ రోజు వారి కూలి 500 వస్తుండగా రోజు ఖర్చు మొత్తం ఏడు నుంచి 800 వస్తుందని కుటుంబాన్ని నడపడం చాలా ఇబ్బందికరంగా మారిందని అన్నారు. గతంలో నిత్యవసరాల ధరలు, బియ్యం ధరలు ఇంతగా ఎప్పుడు పెరగలేదని ఇంకా ఇలాగే కొనసాగితే పేద మధ్యతరగతి ప్రజలు అప్పుల పాలవుతామని ఆవేదనగా అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకొని బియ్యం ధరలు పెరగడానికి కారణాలు విశ్లేషించి సామాన్య మధ్యతరగతుల ప్రజల పై భారం తగ్గించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సీపీఐ నెల్లూరు నగర కార్యదర్శిగా అరిగెల నాగేంద్ర సాయి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: సీపీఐ నెల్లూరు నగర సమితి 25వ మహాసభ శనివారం నెల్లూరులోని రామకోటయ్య భవన్‌లో ఈ సందర్భంగా మహాసభలో 25 మందితో నగర సమితిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం జరిగిన సమితి సమావేశంలో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నగర కార్యదర్శిగా అరిగెల నాగేంద్ర సాయి, సహాయ కార్యదర్శిగా సయ్యద్ సిరాజ్ లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : నియోజక వర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిలిమినరీ రివ్యూ మీటింగ్ కావలి ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సమస్యలు నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. వీలైనంత త్వరగా సమస్యలు, పనులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆర్డీవో, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కావలి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో రాజ్యసభ ఎంపి

విశాలాంధ్ర - కావలి : ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో కావలి నియోజకవర్గ మత్స్యకార సోదరుల ఆత్మీయ సమావేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు పాల్గొన్నారు. పలు విషయాలను ఆయన మత్స్యకారులతో పంచుకున్నారు. మత్స్యకారులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని కొనియాడారు.

టిడిపి నాయకుల, కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ నియోజకవర్గ 18 గ్రామాల టిడిపి నాయకుల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కష్టకాలంలో ఎవరైతే తెలుగుదేశం పార్టీకి , తనకు అండగా ఉన్నారో వారికి తోడుగా నేను ఉంటానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, టిడిపి రూరల్ మండల కన్వీనర్ పమజుల ప్రదీప్ , టిడిపి రైతు రాష్ట్ర కార్యదర్శి సారంగం గున్నయ్య ,మలినేని వెంకయ్య నాయుడు ,ఇందుపూరు అచ్యుత్ రెడ్డి , జిల్లా పరిషత్ కో - ఆప్షన్ సభ్యులు అల్లాభక్షు ,జలదంకి సుధాకర్ ,సాబీర్ ఖాన్ ,అల్లాభక్షు పాల్గొన్నారు.

కందుకూరు ఎస్‌టియు కార్యాలయంలో ఉపాధ్యాయుల సమావేశం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు ప్రాంతీయ కార్యాలయంలో లింగసముద్రం ఎస్‌టియు మాజీ అధ్యక్షులు జాజుల మాధవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ట్రిబ్యునల్ కమిటీ సభ్యులు ఆదినారాయణ, మాట్లాడుతూ 117 జీవో వలన బదిలీ పొందిన ఉపాధ్యాయులకు ఇంతవరకు జీతాలు అందలేదన్నారు. క్యాడర్ స్ట్రెంగ్త్ వీలైనంత త్వరగా పూర్తిచేసి జీతాలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యా యులకు 010 జీతాలు ఇవ్వాలని, కేజీబీవీ ఉపాధ్యాయినులకు ఎంటిఎస్ ఇవ్వాలని మాట్లాడారు. ఈ సందర్భంగా లింగ సముద్రం మండలం అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులను నూత నం గా ఎన్నుకున్నారు. ఎస్‌టియు లింగసముద్రం మండలం అధ్యక్షుడిగా నర్రా రామ య్య, ప్రధాన కార్యదర్శిగా చాట్ల ప్రదీప్ రాజ్, ఆర్థిక కార్యదర్శిగా జి విజయ్ కుమార్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మాట్లా డుతూ మండలంలో ఎస్టీయూ బలోపే తనానికి తమ వంతు కృషి చేస్తామని మాట్లా డారు. నూతనంగా ఎన్నికైన వారికి రాష్ట్ర కౌన్సిలర్స్ పి కిష్టయ్య, దేగా మహేష్, జోన్ కన్వీనర్ గద్దగుంట వెంకటేశ్వర్లు, వివి పాలెం మండల అధ్యక్షులు ఎస్కే బాబు, లింగసముద్రం మండల ఉపాధ్యక్షులు టి అనసయ్య అభినందనలు తెలిపారు.

వృద్ధ దంపతులపై దాడిని ఖండించిన సిపిఐ నేతలు

విశాలాంధ్ర - కావలి : వృద్ధ దంపతులపై దాడి చేసిన ఆరుమూరు సుధాకర్ ను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి రూరల్ మండలం మన్నంగదిన్నె పంచాయితీ కొండయ గారిపాలెం గ్రామంలో ఆరుమూరు సుబ్బయ్య, నారయణమ్మ 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారని, వృద్ధ దంపతుకు పిల్లలు లేనందున స్థిరాస్తి కోసం కన్నేసిన అదే గ్రామానికి చెందిన ఆరుమూరు సుధాకర్ అదివారం ఉదయం 5 గంటల సమయంలో సుబ్బయ్య ఇంటికి వెళ్ళి ఊరు వదిలి పెట్టి వెళ్ళాలని ఆస్థి రాసి ఇవ్వాలని, లేకుంటే చంపుతానని కర్రతో దాడి చేశారన్నారు. ప్రాణ హాని ఉందని కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ముందు రక్షణ కల్పించాలని వృద్ధ దంపతులు వేడుకోవడం జరిగిందన్నారు. గతంలో దాడి జరిగిన సమయంలోనూ కావలి రూరల్ పోలీసు స్టేషన్లలో పిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. తక్షణమే పోలీసు యంత్రాంగం స్పందించి దాడి చేసిన సుధాకర్ ను కఠినంగా శిక్షించాలని వృద్ధ దంపతులకు రక్షణ కల్పించి తగున్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, నారయణ, తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన మేకపాటి కృషి

- పలు రోడ్ల మరమ్మతులకు గ్రీన్ సిగ్నెల్
- మేకపాటి ధన్యవాదాలు తెలుపుతున్న నియోజకవర్గ ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి బాద్యతలు స్వీకరించినప్పటి నుంచి నియోజకవర్గంలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో తాను పర్యటించిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, ప్రజలు తెలిపిన సమస్యలను ఉన్నతాధికారులకు, జిల్లా మంత్రులకు వివరించి పనులు మంజూరులో సఫలీకృతులవుతున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన నందవరం నుండి నందిపాడు రహదారి అనేక జాతీయ రహదారులను కలుపుతూ సాగుతోంది. ఈ క్రమంలో సింగిల్ రోడ్డుగా ఉన్న ఈ రహదారి భారీ వాహన రాకపోకల ఫలితంగా గుంతలమయమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండేవారు. ఈ విషయమై ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన మంత్రులు, జిల్లా స్థాయి అధికారులకు విషయాన్ని తెలిపారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వినతికి స్పందించిన అధికారులు ఆ రహదారి మరమ్మతులకు రూ.9 కోట్లు నిధులు విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏఎస్ పేట మండలం రాజవోలు నుండి ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు వరకు రూ.9 కోట్లు, సంగం మండలం మర్రిపాడు వంగల్లు రహదారికి రూ2.70 కోట్లు, చేజర్ల మండలం టికెపాడు నుండి కాకివాయి మధ్య రోడ్ల మరమ్మతులకు రూ. 3.60 కోట్లు, సంగం నుంచి కలిగిరి వరకు రహదారి మరమ్మతులకు రూ.9 కోట్ల నిధులు మరమ్మతు చేసేందుకు నిధలు మంజూరు చేయడమే కాకుండా టెండర్లు పిలవడం సైతం జరిగింది. ఈ నేపథ్యంలో ఎన్నో సంవత్సరాలుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి ఆయా ప్రాంతాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.అంతే కాక నియోజకవర్గంలోని 135 పంచాయతీల్లో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి తాగునీటిని ఏర్పాటు అందచేసే విధంగా సుమారు రూ. 120 కోట్ల పనులు మంజూరు చేయించి, సకాలంలో పనులు పూర్తిచేసే విధంగా ముమ్మర చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో ప్రతి సమస్య పరిష్కారంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ప్రతి సమస్యకు శ్వాశత పరిష్కారం చూపుతున్న నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

నేడు గుండవోలులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర- రాపూరు: రాపూ రు మండలంలోని గుండవోలు సచి వాలయం పరిధిలోని గుండవోలు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం మూ డు గంటలకు గడప గడప కు ప్రభుత్వం నిర్వహించ నున్నా రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజక వర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, రాపూరు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి మేరిగ ముర ళీధర్, రాపూరు మండల స్థానికులు సుదీర్ఘ రాజకీయ పాపకన్ను కుటుంబ సభ్యులు రాపూరు, మండల ఎఎంసి మాజీ చైర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి, ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచల కోన దేవస్థాన పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి పాల్గొన నున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చిగురు పాటి ప్రసన్న , రాపూరు ఎంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, అధికారు లు పాల్గొన నున్నారని పేర్కొన్నారు.

రాజుపాలెంలో సంజీవని ఆరోగ్య రథం

విశాలాంధ్ర- నెల్లూరు: కాకర్ల చారి ట్రబుల్ ట్రస్ట్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా కలిగిరి మండలం లోని రా జు పా లెం లో ఉచిత వైద్య సేవలు నిర్వ హిం చా రు. 62వ రో జు రాజుపాలెం ఎలి మెంటరీ స్కూల్ వద్ద అనారోగ్య సమస్యలతో ఉన్న గ్రామస్తులకు 110 మందికి ఉచి తంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. 74 మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించి ప్రథమ చికిత్స అంద జేశారు. ఉదయగిరి నియోజకవర్గం లోకాకర్ల ట్రస్ట్ ద్వారా ప్రజలకు చేస్తున్న ఆరోగ్య సేవలు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని అన్నా క్యాంటిన్, వేసవి కాలంలో మజ్జిగ పంపిణీ, మంచి నీటి చలివేంద్రాలు ఏర్పా టుతో ఎందరికో ఆకలి దాహం తీరుస్తు న్నారు. ఇంతితై పటు డింతై అన్న చందంగా కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ కలిగిరి మండల ప్రజల మనస్సులో తనకుంటూ ప్రత్యేక స్థానాన్ని పొందుతున్నారు.

యువగళం పాదయాత్రలో ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం లోని పొదిలి లో జరుగుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 162 వ రోజు యువగళం పాదయాత్రలో లోకేష్ తో నెల్లూరు టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కలిసి పాల్గొన్నారు.

బోరును ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్

విశాలాంధ్ర -వరికుంటపాడు: మండలం లోని జడదేవి పంచాయతీ పరిధిలో జగ న న్న కాలనీలకు కేటాయించిన ప్లాట్ల లో బోర్ పాయింట్‌ను వరికుంట పాడు సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకట రత్నం ప్రారంభిం చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను జగన్‌మోహన్ రెడ్డి తీర్చగలిగారన్నారు.

పేదలకు అందని ప్రభుత్వ వైద్యం: జనసేన

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలో, అందని ద్రాక్ష పండులా సేవలు ఉన్నా యని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ ధ్వజ మెత్తారు. ఆయన శనివారం నగరంలోని ప్రభుత్వ వైద్యశాలను పరిశీ లిం చారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ కోట్ల రూపాయల వ్యయంతో అత్యధిక సాంకేతిక పరికరాలు, అనుభ వజ్ఞులైన వైద్యులు వైద్యశాలలో ఉన్నారని తెలిపారు. నెల్లూరు కే తల మానికంగా నిలుస్తున్న నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నిర్లక్ష్యం తాండ విస్తోందని విమర్శించారు. ఒకే రోజున ఆక్సిజన్ అందక ఎనిమిది మంది చనిపోయారని తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. దీంతో తాను వైద్యశాలలో పర్యటించి సమస్యపై సమాచారాన్ని అడిగి తెలుసు కున్నానని తెలిపారు. ఆక్సిజన్ అందక రోగులు చనిపోవడం కాదని, సాంకేతిక పరికరాలు సజావుగా పనిచేస్తున్నాయని చెప్పారని తెలిపారు. ఎమ్మారై స్కానింగ్ కు జనరేటర్ సౌకర్యం లేదని, ఆరోగ్య మిత్ర లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఆధార్ కార్డు కలిగి రోగి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారని, ఆరోగ్య మిత్ర సౌకర్యం వైద్యశాలలో లేకపోవడంతో రోగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కర్ణాటకలో ఉన్న ఆధార్ కార్డు కలిగిన వ్యక్తికి అపెండిసైటిస్ కి ఎమర్జెన్సీ ఆపరేషన్ చేయాల్సి ఉంటే ఇక్కడ చేయలేమని సిబ్బంది తెలిపా రన్నారు. కలెక్టర్ ప్రభుత్వ వైద్యశాలలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, శరవణ మౌనేష్, కార్తీక్, ప్రసన్న, నారాయణ, ఖలీల్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన గోచిపాతల మోషే

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలు , నిరుద్యో గ యువత, విద్యార్థులు, వృద్దులు వితం తువులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కొని వాటికి పరిష్కారం చూపాలనే ఏకైక లక్ష్యంతో యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న యువగళం సారధి , టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు మార్కాపురం నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా మార్కాపురం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి సంఘీ భావం తెలిపారు. అనంతరం యువగళం పాదయాత్రలో పాల్గొ ని లోకేష్ బాబుతో కలిసి నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచి పాతల మోషే నడిచారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు మహిళలు అధిక సంఖ్యలో బ్రహ్మరథం పడుతున్నారని , సమస్యలు చెప్పుకునేందుకు కులాలు , మ తాలు, ప్రాంతాలు , పార్టీలకు అతీతంగా ప్రజలు ఎగబడుతున్నారని వారం దరినీ లోకేష్ బాబు ఆప్యాయంగా పలకరిస్తూ వారు చెప్పే సమస్య లను వింటూ 2024లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారని మోషే మీడియాకు తెలిపారు.

స్కూలు బస్సు బోల్తా
తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సంగం మండలం అరవపాలెం వద్ద సదరన్ ఛానల్ కాలువలో ప్రమాదవ శా త్తు శ్రీ చైతన్య స్కూల్ బస్సు కాలువలో బోల్తా పడింది. నీరు తక్కువగా ఉండటం తో బస్సు లో ఉన్న సుమారు 30 మంది శ్రీచైతన్య సిబ్బంది కి పెను ప్రమాదం తప్పింది. నెల్లూరు నుండి ఆత్మకూరు వైపు వెళుతూ టోల్ ప్లాజా రుసుం చెల్లించకుండా ఉండేందుకు అరవపాలేం సదరన్ ఛానల్ కాలువ అంచునే వస్తుండటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరులో శ్రీ చైతన్య చైర్మన్ బిఎస్ రావు శ్రద్ధాంజలి సభను ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఈ దుర్ఘటన జరిగింది. శ్రీ చైతన్య సిబ్బంది స్వల్ప గాయాలతో బయట పడ్డారు.

సంస్కారం లేని మాటలను సీఎం జగన్ మానుకోవాలి: జనసేన

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై, సీఎం జగన్ ఆరోపిస్తున్న సంస్కారం లేని మాటలను మానుకో వాలని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ ధ్వజమెత్తారు. నగరంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత గాడిదకు ఎంత చెప్పినా అర్థం కాదని, గాడిద మెడకు పేపర్ పై రాసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థకు వ్యక్తిగత సమాచారం ఎందుకు అని తమ నేత పవన్ కళ్యాణ్ గతంలో ప్రశ్నించారని తెలిపారు. అందుకు సంస్కారం లేని మాటలు మాట్లాడాలని ఆరోపించారు. ఆయన నోరు కుప్ప తొట్టె అని విమర్శించారు. ఆయన లాగా దిగజారు మాటలు, రాజకీయాలు తమ పార్టీ నాయకులు చేయరని అన్నారు. తమ పార్టీ నాయకులు హుందాగా మాట్లాడతారని అన్నారు. ఐడి కార్డు లేకుండా వాలంటీర్లు సమాచారాలు సేకరిస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మాన్యువల్ గా, ట్యాబ్ లో తీసుకున్న ఐపాక్ లో నమోదు చేస్తున్నారన్నారు.దాంతో వ్యక్తిగత సమాచారం అంతా కూడా ప్రైవేట్ వ్యక్తుల ఎఫ్ ఓ ఎ ఆధ్వర్యంలో వెళ్లిపోవడం నిజమా కాదా అని ప్రశ్నించారు. ఇటీవల కొన్ని రోజుల క్రితం జిల్లా ఎస్పీ మీటింగ్ పెట్టి కేవైసీ వ్యక్తిగత ఆధారాలు కారణంగా లక్షలు డబ్బులతో దోపిడీ గురించి ప్రస్తావించిన మాట బోధపడినట్లు లేదా అని అన్నారు. నిన్న బ్రాహ్మణ కాక లో రైతులకు అందాల్సిన నష్టపరిహారాన్ని వాలంటీర్లు వ్యక్తిగత సమాచారం ఆధారంగా 80 లక్షలు దుర్వి నియోగం చేస్తూ వేరే వారి ఖాతాలకు మళ్లింపు జరగలేద అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యకర్తలులాగా వాలంటీర్లు పనిచేస్తు న్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అక్కడక్కడ వాలంటీర్లు మహిళ లను వేధించడం నీ కళ్ళకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. జగన్ కి కళ్లముందు ఓటమి కనిపిస్తుంది అందుకే ఏం మాట్లాడాలో తెలియక పిచ్చిపిచ్చిగా వెర్రి కేకలేస్తున్నాడని విమర్శించారు. గడిచిన సుమారు నాలుగున్నర సంవత్సరాల వైసిపి వైఫల్య పాలన ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

పౌరుడా మేలుకో.. నీ ఓటును కాపాడుకో : బొల్లినేని

విశాలాంధ్ర- నెల్లూరు: ప్రజల చేతిలో ఆయుధం ఓటు అని ఆ ఓటు లేకుంటే ప్రజాస్వామ్యానికే చేటు అని ఓటర్ల జాబితాలో ఓట్లు లేకపోయిన 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నారా చంద్రబాబు నాయుడు పోరాట ఫలితంగానే ఎన్నికల సంఘం నెలరోజుల ఓటర్ల జాబితా పైన సమగ్ర సవరణ ప్రారంభించారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఉదయగిరి నియోజకర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు పిలుపు నిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటర్ల జాబితా పై జరుగుతున్న సమగ్ర సర్వేను సద్వినియోగం చేసుకొని ఓటర్ లిస్టులో ఓటు ఉందో లేదో సరిచూసుకుని లేకుంటే వెంటనే ఆగస్ట్ 21 వరకు ప్రతి ఇంటికి రాబోతున్న బిఎల్ఓ దృష్టికి తీసుకువెళ్లి నమోదు చేసుకోవాలని ప్రజల చేతిలో ఆయుధం ఓటు అని ఆ ఓటు లేకుంటే ప్రజాస్వామ్యానికే చేటు అన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో చూసు కు నేందుకు ఓట్ పోర్టల్.ఇసిఐ, జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో సమాచారం పొందవచ్చని ఏమైనా సందేహాలు వుంటే 1950 టోల్ ఫ్రీ నంబరు కు కాల్ చేయవచ్చని ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటికీ బూత్ లెవల్ అధికారుల సర్వే జరుగుతుందని, అక్టోబర్ 17వ తేదీన ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ ప్రచురణ, వాటిపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలు నవంబరు 30 వరకు స్వీకరణ, తుది జాబితా లు 2024 జనవరి 5 ప్రచురణ పూర్తవుతుందని 18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగేలా చూసుకొని 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్ల నిండనున్న వారికి ఓటు హక్కు కల్పిస్తున్నారని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.

కష్టాల్లో అండగా ఉన్న వారికి అధికారంలోకొచ్చిన వెంటనే ప్రాధాన్యత

- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం 1,2,12 డివిజన్ల టిడిపి నాయకులు, కార్యకర్తలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగాజరిగిన సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో టిడిపికి, తనకు అండగా ఉన్న వారికి తోడుగా తాను వుంటానని ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి ఘన విజయం సాధిస్తుందన్నారు. అన్నింటికీ తెగించి, అన్ని రకాల ఇబ్బందులకు గురిచేస్తారని తెలిసి 17 నెలల అధికారాన్ని వదులుకొని బయటకి వచ్చామని, ఎలక్షన్ మేనేజిమెంట్, పోల్ మేనేజిమెంట్ లో రాష్ట్రంలోనే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దిట్ట అని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి కార్యకర్తలకు ఎలా అండగా ఉంటారో అనడానికి ఒక ఉదాహరణ తామే అని మేయర్ పొట్లూరి స్రవంతి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, జలదంకి సుధాకర్, కరీముల్లా, సాబీర్ ఖాన్, మేకల అనిల్, ,కుడుములు చిరంజీవి, జావీద్, సురేంద్ర యాదవ్, చింతా ప్రభాకర్ రెడ్డి, అబ్రాహం, మనుబోలు రామ్మోహన్ రెడ్డి, మనుబోలు శ్రీధర్‌రెడ్డి, ఎమ్. శ్రీనివాసులు, మావిళ్ల మధుసూదన్ రెడ్డి, జానకిరామయ్య, తనూజ, చెన్నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, యేసయ్య, శ్రీనివాసులు, బండ శ్రీకుమార్, మేకల హరి పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ముఖ్యకార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-రాపూరు : బీఎస్‌సి వర్గీ కరణకే లక్ష్యంగా అగస్టులో జరిగే 'హలో మాదిగ చలో హైదరాబాద్' విశ్వ రూప మహాసభ కు రాపూరు మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం రాపూరు మండలం లోని డిగ్రీ కళాశాలలో ఎంఎస్ పి మండల ఇన్‌చార్జి చింత కుంట అంకయ్యమాదిగ అధ్యక్ష తన జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవ మాదిగ, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 'హలో మాదిగ చలో హైదరాబాద్'లో లక్షలాది మందితో ఆగష్టులో జరగబోయే మాదిగల విశ్వ రూప మహాసభతో మాదిగల ఆత్మగౌరవాన్ని పెంచాలని అందుకు ప్రతి మాదిగ బిడ్డ హైదరా బాద్ కు తరలి రావాలని ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని నిర్మించేందుకు జిల్లాలోని అన్ని మండలాలను భాగస్వామ్యం చేయటంలో భాగంగా, వెంకటగిరి నియోజకవర్గంలోని రాపూరు మండలలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంఆర్పిఎస్ మండల ఇన్‌చార్జి కోఆర్డినేటర్లను లను ఎన్నుకున్నారు. విశ్వరూప మహాసభ కు అధిక సంఖ్యలో పాల్గొని చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంఆర్ పిఎస్ నియో జకవర్గ ఇన్చార్జీ మంగళపూరి సురేష్ మాదిగ ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ అడసనపల్లి వేణు మాదిగ, రాఘవులు, ఎంఎస్పి వెంకటరమణ, ఎంఆర్పిఎస్ మండల నాయకులుగా కొండిపాక శివ కుమార్, మంద అంకేశ్ తుమాటి వేణు, తాడి సుబ్రహ్మణ్యం, వెలకలచర్ల అం కారావు, ఎంఎస్ఎఫ్ కుమ్మరి గుంట అశోక్ , రాగిపాటి వెంక టాద్రి మండలంలోని మాదిగ పెద్దలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

ప్రజా సింహ గర్జనకు తరలిన యాదవ సోదరులు

విశాలాంధ్ర- జలదంకి: మండల కేంద్రానికి సమీపం లోని గట్టుపల్లి రోడ్డు నుంచి ఉదయగిరి నియోజ వర్గం యాదవ్ లు మర్రిబోయిన మధు కిషోర్ యాదవ్ ఆధ్వ ర్యంలో విజయవాడలో జరి గే ప్రజా సింహగర్జనకి తర లి వెళ్లారు. ఈ సందర్భంగా యాదవ్ సంఘం నేత యన మల శ్రీనివాసులు మాట్లాడు తూ బిసిల రాజ్యాధికారం కోసం చేస్తున్న పోరాటం ఇది ఆరంభం మాత్రమేనని ఆయన తెలిపారు. బిసి, బీసీల రాజ్యాధికారం కోసం బోడి రామచంద్ర యాదవ్ చేస్తున్న కృషికి మద్దతుగా ఉంటా మని ఆయన అన్నారు. దాదాపుగా ఉదయగిరి నియోజక వర్గం నుంచి 80 వాహనాల్లో బయలుదేరి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ల రాజ్యాధి కారం కోసం బోడి రామ చంద్ర యాదవ్ ఎంతగా నో కృషి చేస్తున్నారని, ఆయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరం అండగా నిలబడాలని ఆయన పేర్కొ న్నారు. బోడి రామ చంద్ర యాదవ్ పేద కుటుంబంలో పుట్టి పేద ల కష్టాలు తెలిసిన వ్యక్తి అని, ఆయన ప్రజా సింహ గర్జన కార్యక్ర మా న్ని తీసుకొస్తున్నారని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు బోడి రామచంద్ర యాదవ్ కు అండగా ఉండి మన రాజ్యాధికారం తెచ్చుకునేందుకు తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మధు కిషోర్ యాదవ్, కుట్టుబోయిన క్రిష్ణ యాదవ్, మరుబోయిన రమేష్ పాల్గొన్నారు.

పెద్దాసుపత్రి ఘటనలో అధికారుల తీరు బాధాకరం: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జీజీహెచ్ లో పేదలు ప్రాణాలు కోల్పో యిన ఘటనపై అధి కారులు వ్యవహరించిన తీరు బాధాకరమని మాజీ మంత్రి, టీడిపి పొలిట్ బ్యూ సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఆస్పత్రిలో రోగులు ప్రాణాలు కోల్పోవడం సర్వసాధారణమనే ధోరణిలో మాట్లా డటం దురదృష్టకరమని, పేదల ప్రాణాలంటే కలెక్టర్ కు లెక్కలేదా? మేజర్ ఇష్యూ జరిగితే పట్టుమని పది నిమిషాలు కూడా ఆస్పత్రిలో నిల బడలేరా? పైకి పోయి కిందకు వచ్చి రెండు మాటలు చెప్పి వెళ్లిపో తారా? కేసుల వారీగా వివరాలు వెల్లడించలేరా? పేదలు ప్రాణాలు కోల్పోతే మీరు వాడుతున్న భాష ఏంటో మీకు అర్థమ వుతోందా?' అని ప్రశ్నించారు. కనీసం ఆ కుటుంబాలపై సానుభూతి కూడా చూపలేరా? ప్రజల డబ్బుతో జీతాలు, వసతులు, వాహన సౌక ర్యాలు పొందుతూ ఆ పేదల ప్రాణాలు కాపాడరా? అని నిలదీశారు. వారిని కనీసం గౌరవిం చరా? పెద్దాసుపత్రిలో జరిగిన ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతా ధికా రులు విచారణ జరపాలని, వాస్తవాలను ప్రజల ముందుంచా లన్నారు.

టీడీపీ కి చెందిన 30 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర- నెల్లూరు: కొత్త బంగారు పాలెం టీడీపీ కి చెందిన 30 కుటుంబాలు గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అల్లూరు మండలం బట్రకా గోలు లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసీపీ కండువా కప్పు కొన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారిని సాధరంగా పార్టీ లోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంగారి వెంకటేశ్వర్లు, వాయిల సుబ్బారావు, కొండూ రు వెంకటేశ్వర్లు , వెంకటేశ్వర్లు నరసింహ పాలయ్య మామిడి గోపాలు ప్రళయ కావేరి యానాది, చిన్నంగారి రాజు, రమేష్ పా ల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆదాయం రూ.10,03,974

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండ లంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించు కునేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ మొక్కలు తీర్చుకున్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. భక్తుల ద్వారా వివిధ రూపా లలో దేవ స్థానం కు రూ. 10,03,974 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వ హణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ.7,200 రూపాయలు, కుంకుమార్చన ద్వారా రూ.25,280, తల నీలాల ద్వారా రూ.50,475 ఆదాయం వచ్చింది. వాహన పూజల ద్వారా రూ.6,300, ప్రత్యేక దర్శనం ద్వారా 2,54,800 రూపాయలు, స్థల పురాణం ద్వారా రూ. 920, రూము అద్దెలు ద్వారా రూ.26,200, కవర్లు ద్వారా రూ. 7,200, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.2,01,610, అన్న ప్రసాదాల ద్వారా 3,89,839 రూపాయలు, ఇతర విరాళాలు 32,150 రూపా య లు ఆదాయం వచ్చింది. వివాహాల ద్వారా 2 వేల రూపాయలు మొత్తం 10,03,974 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

పెన్షన్‌ను ప్రభుత్వ ఖర్చులకు వాడుకోవడం సరికాదు

-ఎన్నికల్లో వైసీపీకు పది సీట్లు కూడా రావు

-మాజీ ఎంపీ చింతా మోహన్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఉద్యోగుల పెన్షన్ ను ప్రభుత్వ ఖర్చులకు వాడు కోవడం సరికాద ని, మాజీ ఎంపీ చింతా మోహన్ విమర్శించారు. ఉద్యోగు లను ఇబ్బంది కలిగించే విధానాలను ప్రభుత్వం మానుకోవాలని సూచిం చారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు పెరిగిపో యారన్నారు. వివిధ దుకాణాలలో, షాపింగ్ మాల్ లో చాలీచాలని జీతాలతో నిరుద్యోగులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి విధా నాలతో వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కనీసం 10 సీట్లు కూడా ప్రభుత్వానికి రావని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: క్రీడలకు పెద్దపీట వేసి, క్రీడాకారులను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీ కారం చుట్టిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసె సింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్-2023 పోటీలను మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పోలుబోయినరూప్ కుమార్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన జిల్లా నెల్లూ రు జిల్లా అని, నుడా ఛైర్మన్, సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ చొరవ తీసుకొని ఈ రోజు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్-2023 పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడా రంగం పట్ల ప్రత్యేక దృష్టి సారించి, అన్నీ రకాల క్రీడలను ప్రోత్స హించేలా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సుమారు 2.99క్రీడా పోటీలు నిర్వహించేలా 'ఆ డు దాం ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నుడా ఛైర్మన్, సింహపురి స్పో ర్ట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించి జిల్లా కు క్రీడా రంగంలో ఒక మంచి గుర్తింపు తీసుకురావాలన్న లక్ష్యంతో సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్వర్యంలో క్రీడలను ప్రోత్సహి స్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్-2023 పోటీలను నిర్వహించు కొంటున్నట్లు ద్వారకా నాథ్ తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో 13 జిల్లాల నుండి సుమారు 250 మంది బాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సెట్నల్ సిఈఓ నాగ రాజకుమారి, బాడ్మింటన్ అసోసి యేషన్ సభ్యులు, తదితరులు పా ల్గొన్నారు.

ఆక్సిజన్ అందక ఆరుగురు మృతి చెందారన్న ప్రచారం వాస్తవం కాదు

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఈ నెల 21వ తేదీన వసతులు లేక, ఆక్సిజన్ అందక, సరైన వైద్య సేవలు అందించ లేక ఆగురు రోగులు మృతి చెందారని జరుగుతున్న ప్రచా రంలో వాస్తవం లేదని, పలు అనారోగ్య కార ణాలతోనే వారు మృతి చెందారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలోని ఐసియు వార్డును మంత్రిగోవర్ధన్ రెడ్డి సందర్శించి ఐసియు వార్డులో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్య శాలలో వసతులు లేక, ఆక్సిజన్ అందక, సరైన వైద్య సేవలు అందించలేక పోవడంతో ఆరు గురు రోగులు మృతి చెందారని కొంతమంది పనిగట్టుకొని ప్రచారం చేశారని ఈ ప్రచారం వాస్తవం కాదని, ఈ సంఘటన నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను సందర్శించి మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడటంతో పాటు విచార ణకు ఆదేశించారని మంత్రి తెలిపారు. ఆస్పత్రిలో జరిగిన మరణాలపై డిఎంహెచ్‌వో, సూపరింటెం డెంట్‌తో పూర్తి స్థాయిలో విచారణ జరిపిం చామని, చని పోయిన ఆరుగురు అనారోగ్య కారణాలతో మర ణిం చారని, ఆక్సిజన్ అందక మరణించలేదని వైద్యు లు నిర్ధారించారని, వీరం తా పెద్ద వయస్సు వారని మంత్రి తెలిపారు. జీజీహెచ్‌లో వైద్యులు 24 గంటలు అందుబాటు లో ఉండి రోగులను పర్య వేక్షి స్తు న్నారని మంత్రి తెలిపారు. నేడు నెల్లూరు ప్రభు త్వ ప్రధాన వైద్యశాలలో వైద్యుల కొరత, సిబ్బంది కొరత, మౌలిక వసతుల కొరత లేదని, లిక్విడ్ ఆక్సిజన్ సంవృద్ధిగా వుందని, అంతేకాకుండా అద నంగా 300 ఆక్సిజన్ సిలిండర్లు అందు బాటులో వున్నాయని మంత్రి వివరించారు. ఆసుపత్రి పై, వైద్య సిబ్బంది పై ఇలా అసత్య ప్రచారం చేయడం బాధా కరమని, ఇలా దుష్ప్రచారం చేయడం వల్ల ప్రజల కు మేలు జరగదని మంత్రి అన్నారు. ఆసు పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలుఅందించాలని వైద్యులను ఆదేశించామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకా నాథ్, నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ పెంచలయ్య, సూపరింటెం డెంట్ సిద్ధా నాయక్, డీసీహెచ్ఎస్ డాక్ట రు రమేష్ నాథ్, ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

దేశ రాజకీయాలలో యువత కీలకపాత్ర పోషించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశ రాజకీయాలలో యువత కీలకపాత్ర పోషించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పిలుపునిచ్చారు. సీపీఐ నెల్లూరు నగర 25వ మహాసభలు సంతపేట సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివా రం వాటంబేటి నాగేంద్ర , షేక్ మున్నా అధ్యక్షతన నిర్వహిం చారు. సీనియర్ నాయకులు కె.ఆంజనేయులు పతాక ఆవిష్క రణ చేశారు. ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో సాధారణ ఎన్నికల ద్వారా ప్రజలు తమకు నచ్చిన ప్రతినిధిని ఎన్నుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారని, 18ఏళ్లు నిండిన దేశంలోని ప్రతి వ్యక్తికి తన ఓటును స్వేచ్ఛగా వినియో గించుకునే హక్కు, లేదా తన కోరిక మేరకు తనప్రతి నిధిని ఎన్నుకునే హక్కు ఉంటుం దన్నారు. ప్రతి ఐదు సంవత్సరాల తర్వాత, దేశంలో సాధారణ ఎన్నికలు జరుగు తాయని, ఈ ఎన్నికల్లో మీప్రతినిధిని స్వేచ్ఛగా మీరే ఎన్నుకో వచ్చన్నారు. నేడు భారతదేశంలోని ప్రతిపౌరుడు తన మంచి చెడులను బాగా అర్థంచేసుకోవాలని, యువత మతతత్వం, రాజకీయాలకు అతీతంగా తమ ఆలోచనా పరిధిని విస్తృతం చేసుకోవాలని, ఈ విషయంలో యువత చాలా జాగ్రత్తగా ముందు కెళ్లాలన్నారు. అలాంటి భావోద్వేగాలకు లొంగి పో కుండా ఆలోచించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలన్నారు. నిరుద్యోగం, దేశంలోని వివిధ సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో చోటు దక్కించుకోవడానికి లంచం ఇవ్వడం వంటి అంశాలు యువతనుదేశానికి దూరంగా ఉంచడానికి కారణాలు అన్నారు. అందుకే మన యువతకు ఎప్పటి కప్పుడు కమ్యూనిస్టులుగా మనం మార్గ నిర్దేశం చేయాలన్నారు. తద్వారా వారు తప్పు ఒప్పులను గుర్తించ గలిగే చైతన్యం వారిలో తీసుకురావాల్సిన అవసరం మన ముందున్న కర్తవ్యం గా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మనపాత్ర పురోగతి మార్గంలో పయనిం పజేసేలా ఉండాలన్నారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అరాచక పాలన, రాష్ట్రంలో జరుగు తున్న ప్రజావ్యతిరేక పాలనను అంతం చేసే దిశగా జాతీయ ప్రతిపక్ష కూటమీ అయినా 'ఇండియా'ను అధికారంలోకి తీసుకువచ్చి ఎన్‌డిఏ కూటమిని పూర్తిగా ప్రక్షాళన చేసేదిశగా మనం పయనం ప్రారంభించాలన్నారు. అందుకు క్షేత్ర స్థాయిలోని ప్రతి శాఖ కార్యదర్శులుగా శాఖలోని ప్రతి సభ్యుడిని చైతన్య పరుస్తూ ఆ ప్రాంతంలో ఉండే సమస్యలను పరిష్కరించేందుకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసేందుకు సిద్ధం కావాలని జగదీష్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ మహాసభలో తీసుకో బోవు తీర్మానాల మీద భవిష్యత్ కార్యాచరణకు మీరం దరు సిద్ధం కావాలని తద్వారా నెల్లూరు నగరంలో సీపీఐ జెండా పతాక స్థాయిలో ఎగురుతోందని, ఈ మహాసభల నుండి ప్రతీ కార్యకర్తలు పార్టీ నిర్మాణం, అనుబంధ సంఘా లైన యువజన విద్యార్థి కార్మిక మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జగదీష్ అందుకు రాష్ట్ర జిల్లా పార్టీ మీకు ఎల్లవేళలా అన్ని సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు . అనంతరం మహా సభలో నూతన సమితి ఇరవై ఐదు మంది తో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. తొలుత సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్ సంతాప తీర్మా నాన్ని ప్రవేశపెట్టగా సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య , కార్యవర్గ సభ్యులు అరిగెల నాగేంద్రసాయి ,ఎస్.డి.సిరాజ్, షాన్వాస్, మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ , ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా , సీపీఐ సీనియర్ నాయకులు రామ రాజు, మహిళా సంఘం నాయకురాలు కే వినోదమ్మ శాఖా కార్యదర్శిలు షేక్.ముక్తియార్ ,శంకర్ కిషోర్, సుబ్బ రాయులు, కె.స్టాలిన్ ప్రత్యూష్, సన్నీ, సర్దార్, శివవర్మ, సత్తాజ్, వాహనాల మధు, బి శ్రీనివాసులు, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్, లతోపాటు నగరంలోని పలువురు పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

38వ వార్డులో జనం కోసం 'జనసేన'

విశాలాంధ్ర - కావలి : పట్టణ 38వ వార్డు ఇంచార్జి మన్నేపల్లి రిషికేష్ ఆధ్వర్యం లో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జి అలహరి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విటల్ పాల్గొన్నారు. 38వ వార్డు వైకుంఠపురం లో పతీ ఇంటికి వెళ్ళి కరపత్రాలను పంచి జనసేన గాజుగ్లాసు గుర్తుకు కావలిలో ఓటువేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేసు కుందామని ప్రచారం చేశా రు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన ఉందని, రెండు పార్టీలు మాకు ఒరగబెట్టింది ఏమీ లేదని, ఈ సారి తప్పక పవన్ కళ్యాణ్ పార్టీ గాజు గ్లాసు కే ఓటు వేస్తామని చెప్పడం జరిగిందిని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ అభిమానులు, పాల్గొన్నారు.

ప్రజానాట్య మండలి నెల్లూరు నగర 11వ మహాసభ

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: భారత దేశ లౌకిక స్ఫూర్తిని , అభ్యుదయ భావజాలాన్ని పెంపొందించేందుకు అవసరమైన కళలను అభివృద్ధి చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శేషయ్య పిలుపునిచ్చారు. కళ కళ కోసం కాదని, కళ ప్రజల కోసం అను నినాదంతో ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సంఘం ప్రజానాట్యమండలి అన్నారు. ప్రజానాట్య మండలి నెల్లూరు నగర 11వ మహాసభలో బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్లో ఉన్నం బసవయ్య కట్టా గోపాల్ రెడ్డి ప్రాంగణంలో కే ఏమేలు అధ్యక్షతన మహా సభలు జరిగాయి. ముందు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజానాట్యమండలి పతాక ఆవిష్కరణను సీనియర్ నాయకులు కె. ఏమేలు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శేషయ్య మాట్లాడుతూ దేశంలో జరిగిన అనేక కార్మిక,కర్షక పోరాటాలలో,సాంఘిక ఉద్యమాలలో ప్రజానాట్యమండలి ప్రత్యేక పాత్ర పోషించిందని అన్నారు. కళ కళ కోసం కాదు ప్రజల కోసం అనే నినాదంతో కళారూపాలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు వీధి నాటకాలు, పాటలు, నృత్యాలతో లౌకికవాదాన్ని, అభ్యుదయ భావజాలాన్ని ప్రజల్లో విస్తృత ప్రచారం ప్రజానాట్యమండలి చేస్తున్నదని అన్నారు. విష సంస్కృతికి వ్యతిరేకంగా, మానవతా విలువలను కాపాడేందుకు కళా రంగంలో తమదైన ప్రత్యేక పాత్రను ప్రజానాట్యమండలి పోషిస్తున్నదని అన్నారు. నేడు సాంకేతికంగా పెరుగుతున్న అభివృద్ధిలో అశ్లీల చిత్రాలు, విష సంస్కృతి వైపు యువత పెడదోరణలు పడుతుందని అన్నారు. వాటికి భిన్నంగా, సమ సమాజ స్థాపన ధ్యేయంగా ప్రజానాట్యమండలి పనిచేస్తుందని అన్నారు. ప్రజానాట్య మండలి నూతన నగర కమిటీని 25 మంది సభ్యులతో మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెల్లూరు నగర గౌరవాధ్యక్షులుగా పిసూర్యనారాయణ, అధ్యక్షులుగా బొమ్మా. శ్రీధర్, కార్యదర్శిగా పివేణును ఎన్నుకున్నారు.

నెల్లూరు జిల్లాలో స్వల్ప వర్షం..25న భారీ వర్ష సూచన

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: ఏపీలో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని, మరికొన్ని జిల్లాల్లో మోస్తరు వానలు కురుస్తాయని హెచ్చరించింది. నెల్లూరు,జిల్లా స్వల్ప వర్షాలు కురవనుండగా. జిల్లాల్లో స్వల్ప వర్షాలు పడనున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. అయితే రాష్ట్రంలో ఇప్పటికే వర్షాలు పడుతున్నాయి. రానున్న మూడు రోజులు కూడా వానలు కొనసాగనున్నాయి.

ఎన్నికలు జరిగినట్లు అవాస్తవం

- ఖండించిన గ్రామ రెవెన్యూ సంఘం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జిల్లాలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్ని కలు జరిగి నట్లు పలువు రు ప్రకటన చేయడం అ వా స్తవమని, జిల్లా గ్రామ రెవెన్యూ అధి కారుల సంఘం నాయ కులు ఖండిం చారు. ఈ మేరకు స్థానిక లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరులకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి.అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన విజయవాడలో తమ సంఘానికి ఎన్నికలు జరిగాయని తెలిపా రు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మొత్తం 33 మందిని కార్య వర్గవంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. వీఆర్వోల సమస్యలను పరిష్కరించే రవీంద్ర రాజు, వెంకటేశ్వర రావు లను ఆ కమిటీలో ఎన్నుకున్నారని తెలిపారు. ఎవరో గిట్టని వారు అసత్య ప్రకట నలు చేస్తున్నారని, వారికి తమకు సంబంధం లేదని తెలిపారు. ఈ సమావేశంలో ఏవీ.ప్రసాద్ పాల్గొన్నారు.

తుమ్మలపెంటలో మహాశక్తి పర్యటన

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆదేశానుసారం మహాశక్తి మహి ళలు ఆదివారం కావలి రూరల్ మండ లం తుమ్మలపెంట పల్లిపాలెం, చిన్న రాముడు పాలెం, రామ చంద్రా పురం, పెద్ద రాముడు పాలెం, సిఎన్ పురం, కొత్త సత్రం, రాముడు పల్లిపాలెం గ్రామాలలో పర్యటించారు. మహాశక్తి వాహనంలో బయలుదేరి ఇంటింటికి కరపత్రా లను పంచుతూ ప్రచారాన్ని నిర్వ హిం చారు. కొత్త సత్రం, పెద్ద రాముడు పాలెం గ్రామా లలో మహిళ లతో రచ్చబండ కార్యక్ర మం నిర్వహిం చారు. మాలేపాటి నాయ కత్వం వర్ధిల్లాలి, మహాశక్తి వర్ధిల్లాలి అం టూ మహిళలు నినా దాలు చేశారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో లో మహిళ లకు ఉన్న సౌలభ్యా లను అందరికీ అర్థ మ య్యే లా వివరిం చా రు. చంద్ర బాబు సీఎం కావాలంటూ ప్రజ లు దీవిస్తూ ఆశీర్వ దిం చిన పసుపు తాడు లను మహాశక్తిలోని మహిళలకు అందిం చారు. ఈ కార్యక్ర మం లో పట్టణ మహి ళా విభాగం అధ్యక్షు రాలు ద్రోణా దుల వాసంతి, రూర ల్ మండల మహిళా విభాగం అధ్యక్షు రాలు వాయిల రుక్మిణ మ్మ, కొల్లూరు అశ్విని, పసుపులేటి పద్మ, రాధమ్మ, రోశమ్మ, ముఖ్య నాయకులు సోమయ్య గారి రమ ణ, మస్తాన్, వాయిల కన కయ్య, మోర్ల సురేష్ గౌడ్, తిరుప తి వెంక య్య, కాటం గారి గోవిందు, వినోద్, పాల్గొన్నారు.

రైతుకూలీ సంఘం నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-రాపూరు:మణిపూర్ మహిళలపై జరిగిన సామూహి క అత్యాచారానికి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని రాపూరు లో రైతు కూలీ సంఘం నాయకులు ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి జి.సునీత మాట్లాడుతూ మే 3 నుంచి మణి పూరులో జాతుల మధ్య, మతాల మధ్య కేంద్ర రాష్ట్ర పాలకులు విద్వేషాన్ని పెంచి పోషించారన్నారు. అటవీ, ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్ట బెట్టాలని చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలకు వ్యతి రేకంగా పోరాడుతున్న ఆదివాసి తెగల ప్రజలను భయ పెట్టేందుకు మెజారిటీగా ఉన్న మేయిటీలను రెచ్చ గొట్టా రన్నారు. కుకీ, నాగీ గిరిజన ప్రజానీకంపై ఈ మెయిటీల తో దాడులు చేయించారన్నారు. గిరిజన గ్రామాలు తగల బెట్టించారని, వందమందికి పైగా గిరి జనులను హత మార్చా రన్నారు. గ్రామాలను విడిచి వెళ్లిపోతున్న గిరిజనుల్లో ఇద్దరు గిరిజన మహిళలను పట్టుకొని దుస్తులూడదీసి నగ్నం గా ఊరేగించి, సామూహికంగా అత్యాచారం చేశార న్నారు. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరగడం సిగ్గు చేటు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అండతో జరిగిన ఈ సంఘ టనకు నైతిక బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి కొండమ్మ, అధ్యక్షురాలు ఆర్ రత్నమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె అజిత, రైతు కూలీ సంఘం నాయకులు ఆర్ సుబ్బ రాయుడు, వివి.రమణయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి ఇండియన్ మెడికల్ అసోసియే షన్, రవి హాస్పిటల్, కావలి రెడ్ క్రాస్, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సహకారంతో స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జి.వంశీ, బి.శ్రీనాథ్, జి.హజరత్, ఐ.శివ రఘునాధ్, బి.భాగ్యరాజ్, జి.అనీల్ కుమార్, యన్ నరేష్, యమ్ సుజన్, టి.శవకుమార్, యమ్.క్రిష్ణ కిశోర్ ల దాతృత్వంతో నిర్వహించిన 5వ వైద్య శిబిరాన్ని కళాశాల కరస్పాండెంట్ బి.అశోక్, డాక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కె సుబ్బారావు, డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్, డాక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి పాల్గొని పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా నిర్వహి స్తున్న వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందుతున్న బాధితులకు షుగర్ వ్యాధి నియంత్రణ, బి పి, తదిత ర వ్యాధులకు అవగాహన కల్పిస్తూ, వైద్య సేవలు అందించారన్నారు. డాక్టర్ బెజవాడ రవి కుమార్ మాట్లా డుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా నిర్వహించిన ఈ 5వ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య శిబిరాన్ని విజయవంతం చేసి, వైద్య సేవలు అందించిన వైద్య బృందానికి, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల నిర్వాహకులకు, రెడ్ క్రాస్ సిబ్బందికి, తమ హాస్పిటల్ సిబ్బందికి, వాలెంటీర్స్ కి అభినందనలు తెలియ జేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి అవసరమైన ఖర్చు మొత్తం భరిస్తున్న యమ్.క్రిష్ణ కిషోర్ టీం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, మాలకొండయ్య, సంస్థ సభ్యులు యమ్ వి యన్ ప్రసాద్ రావు, యమ్ అజిత్ బాబు, జి.కళ్యాణి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, పివి సాయి తేజ, నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నుండి కామయ్య పాల్గొని సేవలందించారు.

అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాల 91-94 బీఎస్సీ పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మే ళనం ఆదివారం జేబీ కళాశాల ఎంఎం హాలు ప్రాగణంలో జరిగింది. ఎక్కడెక్కడో వివిధ వృత్తుల్లో స్థిరపడ్డ ఇక్కడి పూర్వ విద్యార్థులు ముప్పై ఏళ్ల విరామం తర్వాత కలుసుకొని ఆప్యాయత, అనురాగాలు పంచుకున్నారు. తమ గురువులను ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. తమ జీవితాలకు బంగారు బాట వేసిన జవహర్ భారతి కళాశాలను, వ్యవస్థాపకులు దొడ్ల రామచంద్రారెడ్డిని స్మరించుకున్నారు. గత స్మృతులను గుర్తు చేసుకొని వారి అనుభవాలను పంచుకున్నారు. గురువులు సైతం ఎంతో ఆనందంగా గడిపారు. వారి దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ రాజగోపాల్ రెడ్డి, గురువులు పి ఎస్ ఎన్, ఎంకే, జి ఎల్ ఎన్, కే ఆర్ కే, దవేజీ, బీవీ, నారప రెడ్డి, విశ్వనాథ రెడ్డి, సుబ్రహ్మణ్యం, సాయికుమార్, పూర్వ విద్యార్థుల ప్రోగ్రాం ఆర్గనైజర్లు చలమయ్య, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులతో పాటు 91-94 బ్యాచ్ బీస్సీ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా కోటి కుంకుమార్చన

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన మల్లికార్జున స్వామి కామాక్షితాయి ఆలయంలో ఈనెల 19వ తేదీ 29వ తేదీ వరకు జరుగుతున్న కోటి కుంకుమార్చన మహాయజ్ఞం సందర్భంగా దేవస్థాన ఛైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు అధ్వర్యంలో కోటి కుంకుమార్చన పూజ అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. ఐదవ రోజు తేదీ ఆదివారం ఉదయం ఉభయకర్తలకు ఆహ్వానం, గోపూజ, వృషబార్చన, లక్ష్మి గణపతి పూజ, శ్రీ స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి నవావరణ పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం కౌమారి పూజ, సువాసిని పూజ, శ్రీవార్ల శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆదివారం ఉభయకర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు కె బాలాజీ కామాక్షి దంపతులు, నెల్లూరు వాస్తవ్యులు ఏ హర కిషోర్ రెడ్డి ప్రమీలమ్మా దంపతులు, నెల్లూరు శ్రీ పాండురంగ అన్నదాన సమాజం ప్రెసిడెంట్ ఎం నరసింహ రావు వెంకట ప్రమీల దంపతులు, రేబాల వాస్తవ్యులు కె సోమశేఖర్ రెడ్డి జయంతి దంపతులు, స్వామి అమ్మవార్ల సేవార్దులు, భక్తులు పాల్గొన్నారు. దేవస్థాన ఛైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు ఉభయకర్తలను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి శ్రీ వార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. కోటి కుంకుమార్చన ఐదవ రోజు భక్తులు అధిక సంఖ్యలో శ్రీవార్లను దర్శించుకున్నారు. భక్తులకు తాగునీరు, వసతి, ఉచిత ప్రసాదములు, అన్న ప్రసాదములు దర్శన క్యూ లైన్, అర్జిత సేవలు తదితర ఏర్పాట్లు ఆలయ ఛైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు , దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

పీహెచ్‌పీ లకు బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై అవగాహన కలిగివుండాలి

- డాక్టర్ తలమంచి వినోద్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు: గ్రామాల్లో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీహెచ్‌పీ లు బేసిక్ లైఫ్ సపోర్టు పై అవగాహన కలిగి ఉండాలని సిద్ధార్థ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ తలమంచి వినోద్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) డివిజన్స్ ఆధ్వర్యంలో సిద్ధార్థ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాలులో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సుకు డివిజన్ అధ్యక్షులు ఉమ్మిటి శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ టి.వినోద్ కుమార్ రెడ్డి, డాక్టర్ డి.లక్ష్మి సుధలు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రథమ చికిత్సలందించే పీ.హెచ్.పీ లకు బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని, తద్వారా అత్యవ సర పరిస్థితిలలో సీపీఆర్ ప్రక్రియ ద్వారా ప్రాణాలు ఎలా కాపా డాలో తెలుస్తుందని తెలిపారు. లాప్రోస్కోపీ వైద్య విధానంలో శస్త్ర చికిత్సలు చాలా విజయ వంతమవు తున్నాయని, ఈవిధానం ద్వారా రోగికి కోత, కుట్లు లేకుండా ఎక్కువ రోజులు హాస్పిటల్లో ఉండ కుండా తన దైనందిన కార్యక్రమాలలో త్వరగా పాల్గొనేటట్లు ఈశస్త్ర చికి త్స విధానం ఉంటుందని తెలిపా రు. దంత, నోటి క్యాన్సర్ వైద్య నిపుణు రాలు డా.దువ్వూరు లక్ష్మీ సుధ మాట్లాడుతూ కొంతమంది అవగాహనా లోపంతో గ్రామీ ణ, పట్టణ ప్రాంత ప్రజలు దంత, నోటి క్యాన్సర్ కి గురవు తున్నారని, పొగాకు సంబంధించిన గుట్కా, పాన్ పరాగ్, సిగరెట్, ఖైని తదితర వాటితో క్యాన్సర్ వాతపడి ప్రాణాల మీదకు తెచుకుం టున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు. జిల్లా పి.హెచ్.పి కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నూతన వైద్య విధా నాలను తెలుసుకుని ప్రజలకు మేలైన సేవ లందిం చాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు యు. శేఖర్, కార్యదర్శి కె. సుబాష్ చంద్ర బోస్, కోశాధికారి టి.శంకరమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు ఓ.మస్తానయ్య, సి.సాయి మురళి, హాస్పిటల్ పిఆర్‌ఓ సుమన్, పిహెచ్‌పి సభ్యులు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి సేవా సంస్థ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధి లోని 41 డివిజన్ ఉ య్యా ల కాలువ కట్టలో గంటా దీపిక అనే మహిళ చిన్న చిన్న బిడ్డలతో వారి చదువులకు పోషణకు ఆర్థిక ఇబ్బం దులతో సతమతమవుతూ పెట్రోల్ బంకులో పని చేస్తోంది. ఆ మహిళకు అందించేందుకు విక్రమ సింహపురి సేవా సంస్థ ఆధ్వర్యంలో తమ వంతుగా మిద్దే మురళీ కృష్ణ యాదవ్ మిత్రులతో కలిసి ఆదివారం రూ. 7 వేల రూపాయలను ఆర్థిక సహా యంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు వెంకయ్య, చిరంజీవి, మస్తానయ్య, అఖిల్, బాలాజీ, సమీర్ పా ల్గొన్నారు.

6న రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

"ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ లో పనిచేసే ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్ట్ ఆరవ తేదీన జరిగే రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్ట్ ఆరో తేదీన నెల్లూరు లోని అంబేద్కర్ భవన్‌లో జరిగే రాష్ట్రస్థాయి సమావేశంలో జిల్లాలో పనిచేస్తున్న ప్రైవేట్ టీచర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా గౌరవ సలహా దారులు పి లీలా మోహన్, జిల్లా అధ్యక్షులు కేవీకే విశ్వమోహన్ కోరారు. విఆర్‌సి వద్ద యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో 80 శాతానికి పైగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని 12 గంటల పాటు పనిచేస్తున్నారని దానికి తగిన వేతనం చెల్లించడం లేదన్నారు. అడ్మిషన్స్ టార్గెట్ పూర్తి చేస్తేనే జీతాలు ఇవ్వడం, 12 నెలలు పని చేయించుకుని 10 నెలలకే జీతాలు ఇస్తున్నారని, టీచర్స్‌కు గుర్తింపు కార్డులు లేకపో వడం మూలంగా ఏదైనా ప్రమాదం జరిగినా ఆ యాజమాన్యం పట్టించు కునే పరిస్థితి లేదన్నారు. ఈ డిమాండ్లు పరిష్క రించాలని కోరుతూ ఆగస్టు 6వ తేదీ నెల్లూరు నగరానికి రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి ప్రైవేట్ స్కూల్ టీచర్స్ హాజరవుతున్నారని తమ డిమాండ్లు , హక్కుల సాధన కోసం ఆ సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొంది స్తామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ చీఫ్ కోఆర్డినేటర్ జి ఈశ్వరయ్య పాల్గొంటారని తెలిపారు. తమ సమస్యలను వినడానికి సమస్యలకు పరిష్కారం చూపడానికి తూర్పు రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ హాజరవుతారని పేర్కొన్నారు.